# నయా మాల్



## ట్రాక్ చేసేద్దాం..

హెల్త్ ట్రాకర్/ ఫిట్‌నెస్ ట్రాకర్.. చేతి బ్యాండ్‌గా మొదలై.. వాచీగానూ, ఆ తర్వాత వేలి ఉంగరంగానూ రూపాంతరం చెందింది. ఇప్పుడు 'నెక్ బ్యాండ్'గా సరికొత్త అవతారం ఎత్తింది. ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ మొజావా.. 'హప్టి ఫిట్ టెరా' పేరుతో 'ఐపీ 68 ఆల్‌ఇన్‌వన్ ఏఐ స్పోర్ట్స్ ట్రైనర్'ను మార్కెట్లో విడుదల చేసింది. హప్టిక్ టెక్నాలజీ, బోన్ కండక్షన్ ఆడియోతోపాటు ఏఐ స్పోర్ట్స్ ట్రైనర్‌తో వస్తున్న మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ స్పోర్ట్స్ పరికరం ఇదేనని సంస్థ చెబుతున్నది. అత్యాధునిక సాంకేతికతతో రియల్ టైమ్ యాక్టివిటీ ట్రాకింగ్, రియల్ టైమ్ హెల్త్‌ను మానిటరింగ్ చేస్తుంది. ఇందులో ఓపెన్ ఇయర్ కంఫర్ట్‌తో ఏర్పాటుచేసిన సేఫ్టీ ఇయర్ బడ్స్.. ప్రీమియం సౌండ్ క్వాలిటీని అందిస్తాయి. ఐపీ 68 వాటర్‌ప్రూఫ్ వల్ల స్విమ్మింగ్ చేసే సమయంలోనూ వీటిని ధరించొచ్చు. 32జీబీ ఎంపీ3 స్టోరేజీతో వస్తున్న ఈ పరికరంలో నచ్చిన పాటలను స్టోర్ చేసుకొని వినొచ్చు. రన్నర్లు, సైక్లిస్టులు, స్విమ్మర్లకు ఎంతగానో ఉపయోగపడే ఈ స్మార్ట్ స్పోర్ట్స్ ట్రైనర్ ధర.. రూ.25,000. mojawa.com తోపాటు అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో లభిస్తుంది.



## గేమ్.. చేంజర్




ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన 'ఆట'విడుపు.. వీడియో గేమింగ్! గేమింగ్ కన్సోల్స్‌తోపాటు స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్.. ఇలా అనేక రకాల ప్లాట్‌ఫామ్స్‌పై వీరు నిత్యం ఏదో ఒక ఆట ఆడుతూనే ఉంటారట. అలాంటి హార్డ్‌కోర్ గేమర్ల కోసం తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల దిగ్గజ సంస్థ ఎమ్ఎస్ఐ.. 'క్లా' పేరుతో సరికొత్త గేమింగ్ కన్సోల్‌ను విడుదల చేసింది. గేమింగ్ డెస్క్‌టాప్‌ను తలదన్నేలా.. ఇందులో అత్యాధునిక ఫీచర్లను జతచేసింది. ఏడు అంగుళాల ఫుల్ హెచ్‌డీ టచ్ స్క్రీన్ డిస్‌ప్లే, ఇంటెల్ ఆర్క్ గ్రాఫిక్స్.. గేమర్లకు సరికొత్త గేమింగ్ అనుభవాన్ని అందిస్తాయి. ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్, 16 జీబీ ర్యామ్, 512 జీబీ/ 1 టీబీ స్టోరేజీతో వస్తున్న ఈ సరికొత్త కన్సోల్.. గేమింగ్ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. కేవలం 675గ్రా బరువుండే ఈ పరికరం.. విండోస్ 11 ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. వైఫై, బ్లూటూత్, ఫింగర్ ప్రింట్ సెన్సార్‌తో పవర్‌బటన్ అదనపు ఫీచర్లు. మూడు కాన్ఫిగరేషన్లలో అందుబాటులో ఉన్న ఈ గేమింగ్ కన్సోల్ ధర.. రూ.88,990. msi.com ద్వారా కొనుగోలు చేయవచ్చు.

## చెమటకు చెక్!



వేసవిలో ట్రావెలర్లకు ఎదురయ్యే ప్రధాన సమస్య.. చెమట! బ్యాగ్ వేలాడినంత మేరా.. వీపు తడిచిపోయేలా చెమట కారుతుంటుంది. బెర్గాస్ సంస్థ.. దీనికి చక్కని పరిష్కారాన్ని చూపింది. ఫ్రీ ఫ్లో.. సాంకేతికతను ఉపయోగించి 'బెర్గాస్ ఫ్రీఫ్లో 24 డేప్యాక్' పేరుతో సరికొత్త బ్యాక్‌ప్యాక్‌లను తయారుచేసింది. ఈ టెక్నాలజీ.. వీపు, బ్యాక్‌ప్యాక్ మధ్యలో గాలి సులభంగా ప్రవహించేలా చేస్తుంది. దీంతో వినియోగదారులకు ఉక్కపోత నుంచి ఉపశమనం లభిస్తుంది. చెమట తిప్పలూ తప్పుతుంది. నాణ్యతలో ఏమాత్రం రాజీపడకుండా, వినియోగదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలనూ కల్పించారు. అవుట్‌డోర్ టూర్‌లో వర్షం వచ్చినప్పుడు బ్యాగ్‌తోపాటు అందులోని వస్తువులు తడవకుండా.. ఇన్‌బిల్ట్ రెయిన్ కవర్‌ను అందిస్తున్నారు. కేవలం 1280 గ్రాముల బరువుతో.. ట్రావెలర్లపై అదనపు భారం పడకుండా చూస్తుంది. రూ.16,000 ధర పలుకుతున్న ఈ బ్యాక్‌ప్యాక్ berghaus.comలో దొరుకుతుంది.



## ఇంటికి ముక్కంటి!

'హోమ్ కేర్'లో భాగంగా.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ ఎజ్విజ్.. ఏఐ టెక్నాలజీతో పనిచేసే సెక్యూరిటీ కెమెరాకు రూపకల్పన చేసింది. ఈఎల్-3 పేరుతో వస్తున్న ఈ సెక్యూరిటీ కెమెరాలో ప్రకాశవంతమైన లైట్‌ను ఏర్పాటుచేశారు. దాంతో.. ఇది రాత్రిపూట మీ ఇంటిని సురక్షితంగా ఉంచడంతోపాటు పరిసరాలను కూడా ప్రకాశవంతంగా మార్చేస్తుంది. ఏఐ ఆధారంగా పనిచేస్తూ.. ఇంటి చుట్టుపక్కల నిత్యం సంచరించే వ్యక్తులు, వాహనాలను గుర్తిస్తుంది. ఈ స్మార్ట్ సెక్యూరిటీ కెమెరా.. అద్భుతమైన 2కే రిజల్యూషన్‌తో వీడియోలు తీస్తుంది. ఇందులో రికార్డ్ అయిన వ్యక్తుల ముఖాలను స్పష్టంగా చూపిస్తుంది. ఇందులో కలర్ నైట్ విజన్, బిల్ట్ ఇన్ స్పాట్‌లైట్ టెక్నాలజీని పొందుపరిచారు. దీంతో రాత్రిపూట కాంతి తక్కువగా ఉన్నప్పటికీ.. స్పష్టమైన చిత్రాలను అందిస్తుంది. వైఫై 6తో స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అవుతుంది. కెమెరాలో రికార్డవుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీ స్మార్ట్‌ఫోన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఇంటి భద్రతపై పూర్తి నియంత్రణను అందించే ఈ ఏఐ సెక్యూరిటీ కెమెరా ఖరీదు.. రూ.13,400. ezviz.com ద్వారా ఆర్డర్ ఇవ్వవచ్చు.

